క్లుప్తంగా

అర్చకుడిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న పంతం రవి

సిరిసిల్లటౌన్: చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి కోరారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగరాజన్‌పై మతోన్మాదులు కక్షకట్టి దాడులు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. నాయకులు నాగరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత



మాట్లాడుతున్న సుంకె రవిశంకర్

బోయినపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్‌ఎస్ నాయకులు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లి పార్టీ కార్యాలయంలో బోయినపల్లి మండల బీఆర్‌ఎస్ నాయకులతో బుధవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలనలో గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌సత్తా చాటాలన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, చెన్నాడి అమిత్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, జూలపల్లి అంజన్‌రావు తదితరులున్నారు.

హనుమాన్ ఆలయంలో గీతా పారాయణం



గీతా పారాయణంలో పాల్గొన్న భక్తులు

సిరిసిల్లకల్చరల్: మాఘ పౌర్ణమి సందర్భంగా బీవైనగర్‌లోని శ్రీ భక్తాంజనేయస్వామి శివ పంచాయతన ఆలయంలో గీతా పారాయణం నిర్వహించారు. చిన్మయ మిషన్ ఆచార్యుడు శ్రీ స్వామి యజ్ఞానంద ఆధ్యాత్మిక ప్రవచనాలు అందజేశారు. లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, శ్రీ విష్ణు సహస్ర నామ, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడ కోడం నారాయణ, హనుమాన్ పరివార్ అధ్యక్షుడు లకావత్ మోతీలాల్ నాయక్, కార్యదర్శి రాంరెడ్డి, చంద్రకాంత్, మనోహర్, శ్రీనివాస్, రమేష్, లత, అన్నపూర్ణ, ప్రమీల, రాజమణి, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదు



మాట్లాడుతున్న వెంకటస్వామి

వేములవాడ : బీఆర్‌ఎస్ నాయకులు పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగారం వెంకటస్వామి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు చేరువవుతూ పని చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడి వ్యాఖ్యలు సరికాదన్నారు. నాయకులు బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు నాగుల రాము గౌడ్, నాయకులు అంబటి చందు, దాడి మల్లేశం, ఎండి అక్రమ్, ఖాజా, అన్వర్, హైమద్‌పాష,రాజయ్య,రాజేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

కళాకారుల సమావేశం



వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ ఉద్యమ కళాకారుల ప్రధాన కార్యాలయంలో కళాకారుల సమావేశం బుధవారం కళాకారుల రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏప్రిల్‌లో సికింద్రాబాద్‌లో జరిగే 33 జిల్లాలకు చెందిన ఉద్యమ కళాకారులు సమావేశానికి హాజరుకావాలన్నారు. ఉద్యమకారుల కళాకారులను గుర్తించేందుకు కమిటీ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. అర్హులైన ఉద్యమ కళాకారులకు నెలకు రూ.25 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. కళాకారుల విభాగం కో ఆర్డినేటర్ బొడ్డు రాములు, వారాల దేవయ్య, శంకరయ్య, హన్మండ్లు, నారయణ, రాజేశం, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

వేములవాడరూరల్: పల్లెల్లో అనుమతులు లేకుండా కొందరు విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. పోలీసులు రెండు రోజులుగా మండలంలోని హన్మాజిపేట, నూకలమర్రిలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి మద్యం సీజ్ చేసినట్లు బుధవారం ఎస్సై మారుతి తెలిపారు.

ప్రయాణం.. ప్రమాదకరం



చందుర్తి: బండపల్లి గ్రామ శివారులోని ఎస్సీకాలనీ సమీపంలో ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు ధ్వంసమైంది. వానాకాలంలో కురిసిన భారీ వర్షాలకు లోవల్ వంతెనపై వరద నీటి ఉధృతికి తారు రోడ్డుకిరువైపులా ఉన్న మట్టి కొట్టుకుపోయింది. ఐదునెలలు గడుస్తున్నా కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రాత్రి ప్రమాదాలు జరగకుండా మిషన్ భగీరథ గేట్ వాల్వ్‌కు ఏర్పాటు చేసే ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. మరోవైపు అలాగే వదిలేయడంతో రాత్రి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది మురుగు కాలువలోని పూడిక మట్టిని తీసుకొచ్చి తరచూ కొద్దిగా పోస్తున్నారు. కానీ మిగిలిన గుంతలతో ప్రమాదం పొంచి ఉంది. జర భద్రంగా వెళ్లాలంటూ గ్రామస్తులు వాహనదారులకు సూచిస్తున్నారు.

యువతను మోసం చేసిన కాంగ్రెస్



సిరిసిల్లటౌన్: మాట్లాడుతున్న అంజిరెడ్డి

సిరిసిల్లటౌన్: యువతను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విమర్శించారు. బుధవారం సిరిసిల్ల ఆంకారపు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామని ఏడాది గడిచినా ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్ ఉన్నాయని, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వటం లేదని, వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యంగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ మాజీచైర్మన్ ఆడెపు రవీందర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, అధికార ప్రతినిధి రాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ప్రభాకర్, బొల్గం నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం..

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి సిరిసిల్లలో విస్తృత ప్రచారం జరిపారు. జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. పలువురు బీజేపీ నాయకులు ఆయనకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. పార్టీ రాష్ట్ర లీగల్‌సెల్ జాయింట్ కన్వీనర్ అన్నల్‌దాస్ వేణు, జిల్లా కన్వీనర్ వరద మారుతి, న్యాయవాదులు కోడిలక్ష్మణ్, సంగీతం సాయిరాం, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వాదులతో భేటీ

సిరిసిల్లకల్చరల్: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కోరారు. బుధవారం జిల్లాకేంద్రంలో న్యాయవాదుల సంఘ కార్యాలయాన్ని సందర్శించి అడ్వకేట్లతో భేటీ అయ్యారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాల నిరుద్యోగ, ఉద్యోగ, వృత్తిరంగ నిపుణులకు అండగా నిలుస్తానన్నారు. ఆయన వెంట బీజేపీ ప్రతినిధులు అన్నల్‌దాస్ వేణు ఇతరులు పాల్గొన్నారు.

వేములవాడ: పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. పట్టణంలోని భీమేశ్వర గార్డెన్‌లో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తలు, నాయకులు, గ్రాడ్యుయేట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ పార్టీ అభ్యర్థిని వారికి పరిచయం చేయించారు. ప్రతీ కార్యకర్త పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు శంకర్, అల్లాడి రమేశ్, రేగుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు



రాచర్లగొల్లపల్లిలో రిక్వెస్ట్ స్టాప్ ప్రారంభిస్తున్న యూత్ నాయకులు, గ్రామస్తులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి శివారులోని కిష్టంపల్లి క్రాసింగ్ కూడలి వద్ద రిక్వెస్ట్ స్టాప్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. అంబేడ్కర్ నగర్, కిష్టంపల్లి, రాచర్లజూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు ఇక్కడ బస్సు నిలకపోవడంతో ఇన్నాళ్లు ఇబ్బందులు పడ్డారు. వీరి సమస్యను దృష్టిలో పెట్టుకొని సిరిసిల్ల- కామారెడ్డి ప్రధాన రహదారిపై అంబేడ్కర్ చైతన్య యూత్ ఆధ్వర్యంలో రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు అందె బాబు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా రిక్వెస్ట్ స్టాప్ దగ్గర బస్సులను ఆపడం లేదన్నారు. ఈ విషయమై కరీంనగర్, సిరిసిల్ల, కామారెడ్డి డిపో మేనేజర్లకు వినతిపత్రాలు ఇచ్చామన్నారు. బస్సులు ఆపడానికి అనుమతులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రిక్వెస్ట్‌స్టాప్‌తో ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు ఆపాలని కోరారు. యూత్ ఉపాధ్యక్షుడు అందె ప్రవీణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

‘పెండింగ్ బిల్లులు ఇప్పించండి’

సిరిసిల్లటౌన్: మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇప్పించాలని మాజీ సర్పంచుల జేఏసీ ఫోరం అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ కోరారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై మాట్లాడి, ఇప్పుడు బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపులకు దిగుతున్నారన్నారు. సర్పంచులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఓడించేందుకే తాను బరిలో దిగినట్లు కరుణాకర్ స్పష్టం చేశారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు దుమ్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి తాడెపు ఎల్లం, జిల్లా కార

సంక్షిప్త వార్తలు

● రేషన్ బియ్యం తరలిస్తున్న మహిళ అరెస్టు

ఇల్లంతకుంట: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న మహిళను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గంట సమ్మవ్వ (27) రహీంఖాన్‌పేటలో అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేస్తుండగా పట్టుకొని బుధవారం అరెస్టు చేశామన్నారు. ఆమె వద్ద క్వింటాల్ 50 కిలోల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సమ్మవ్వతోపాటు ఆమె భర్త కొమురయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

● ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

ఇల్లంతకుంట: పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బి రాఘవరెడ్డి కోరారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పసుల వెంకటి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, అంతగిరి వినయ్ కుమార్, డైరెక్టర్లు నర్సింగం, వీరేశం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ జమాల్ పాల్గొన్నారు.

● డిజిటల్ క్రాప్ సర్వే

బోయినపల్లి: వరి పంటలకు అగ్గితెగులు సోకితే యూరియా వాడవద్దని ఎంఏ కే. ప్రణీత సూచించారు. మండలంలోని నర్సింగాపూర్, బోయినపల్లి, విలాసాగర్, స్తంభంపల్లి గ్రామాలు డిజిటల్ క్రాప్ సర్వేకు ఎంపికకాగా, బోయినపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో బుధవారం డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో వరి పంటకు అగ్గితెగులు సోకే అవకాశం ఉందని, నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రాములు, లేదా కాసుగమైసిన్ 2.5 ఎంఎల్.లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని అన్నారు. ఏఈవోలు శ్రీదేవి, రవళి, రైతులు ఉన్నారు.

● సమావేశానికి తరలిరావాలి

వేములవాడరూరల్ : వేములవాడ పట్టణంలో గురువారం జరిగే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న ఆల్ఫోర్స్ విద్యావేత్తల అధినేత నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశానికి ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, అన్ని విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరవుతున్నట్లు తెలిపారు.

● కులగణన సర్వే మళ్లీ చేపట్టాలి

సిరిసిల్లటౌన్: బీసీ కులగణనలో జనాభాను తగ్గించి కాంగ్రెస్ మోసానికి పాల్పడిందని కేటీఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీసీ జనాభాను కుట్రపూరితంగా తగ్గించి, లేని అగ్రవర్ణాల జనాభాను ఎక్కువ చేసి చూపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ కులగణన రీసర్వే చేపట్టాలని లేకపోతే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు శీలం స్వామి, యాదగిరి, మహ్మద్ జహంగీర్, దిలీప్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

● సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ముస్తాబాద్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గణేశ్ అన్నారు. మండలంలోని గూడెంలో ఎల్లమ్మ ఆలయంలో కోల పర్శరాములు, లింగంపల్లి దేవయ్య ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య, ఎల్లాగౌడ్, పర్శరాములు, దేవయ్య, లక్ష్మీపతి, యాదగిరి, శ్రీను, పర్శరాములు, రాజు, అక్షయ్, ప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● సీసీరోడ్డు పనులు ప్రారంభం

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం ఆరెపల్లిలో రూ.25 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇటిక్యాల రాజు, సిలివేరి మల్లేశం, ప్రశాంత్, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజు సేవలో ఎస్పీ దంపతులు



సనుగుల గోవిందరాజుల స్వామి సన్నిధిలో ఎస్పీ దంపతుల పూజలు

చందుర్తి: చందుర్తి మండలం సనుగుల శివారులోని శ్రీగోవిందరాజు స్వామిని ఎస్పీ అఖిల్ మహాజన్ సతీసమేతంగా బుధవారం రాత్రి దర్శించుకున్నారు. మాఘపౌర్ణమి సందర్భంగా గోవిందరాజు స్వామి కల్యాణం నిర్వహించారు. ఆలయ నిర్మాణదాతలు ఉప్పుగంటి శోభలత-గోవిందరావులు ఎస్పీ దంపతులను సన్మానించారు. చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య ఉన్నారు.

ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి: మండలకేంద్రం శివారులోని శ్రీ గండి వెంకటేశ్వర స్వామి జాతర బుధవారం ఘనంగా జరిగింది. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారినిక దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

ముస్తాబాద్: మండలకేంద్రంలో శ్రీ మడేలేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రజక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో మహిళలు బుధవారం బోనాలు తీశారు. ఆలయానికి తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణం నిర్వహించారు.

వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణం



ముస్తాబాద్: మండలంలోని బందనకల్ శ్రీ వాసుదేవాశ్రమంలో రుక్మిణీ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం కనుల పండువగా నిర్వహించారు. శృంగేరి శంకరమఠం శాఖ రుక్మిణీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం వేడుకలను రేపాక రామశర్మ, రాజేందర్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

దుబాయిలో నారాయణపూర్ వాసి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌కు చెందిన జెల్ల బాలశంకర్ దుబాయిలో అదృశ్యమయ్యాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... బాలశంకర్ కొంతకాలంగా దుబాయ్ వెళ్లి వస్తున్నాడు. మతిస్థిమితం కోల్పోయి దుబాయ్ కంపెనీలో ఎవరికీ చెప్పకుండా ఈనెల 6న బయటకు వెళ్లి, తిరిగిరాలేదు. అక్కడి మిత్రులు ఎంత గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో ఈ విషయాన్ని బుధవారం కుటుంబ సభ్యులకు తెలిపారు. బాలశంకర్ తండ్రి నర్సయ్య గతంలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. అప్పటి నుంచి కుటుంబంతోపాటు కామారెడ్డిలో ఉంటున్నాడు. అక్కడి కంపెనీ వారు ఆచూకీ తెలుసుకొని స్వగ్రామానికి పంపించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

స్వగ్రామానికి వలసజీవి మృతదేహం

ముస్తాబాద్: మండలంలోని మొర్రాయిపల్లెకు చెందిన బిట్ల చంద్రం (54) ఈనెల 7న దుబాయ్‌లో అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం స్వగ్రామానికి చేరగా కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ శివారు పెద్దమ్మ ఆలయం వద్ద కొంతమంది మందుబాబులు మద్యం తాగడమే కాకుండా బీరు సీసాలు, చెత్తను అక్కడే వదిలేస్తున్నారు. ఫలితంగా ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. అయినా పోలీసులు, అధికారులు పట్టించుకోవడం లేదు. కొందరు బీరుసీసాలు పగులగొట్టడంతో ఆ దారిగుండా పొలాలకు వెళ్లే రైతుల కాళ్లకు పగిలిన సీసా పెంకులు గుచ్చుకొని ఇబ్బంది పడుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రమాకాంత్, ఎస్సై, ఎల్లారెడ్డిపేట, సెల్‌నంబర్ : 8712656374

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలి



ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు



తంగళ్లపల్లి : మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ నాయకులు మతిభ్రమించి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, విమర్శలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగ య్య చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ఊరుకోబోమన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, సాహెబ్, ఎస్‌కే గౌస్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేందర్, వంగ మల్లారెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, ఏలూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బీఆర్‌ఎస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు లింగాల భూపతి, రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోర లక్ష్మీరాజం, మల్లేశం యాదవ్, జూపల్లి రాజేశ్వర్ రావు, మునిగెల రాజు, భరత్, అభినయ్, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయడం కాదు కేటీఆర్ సిరిసిల్లలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీచేసి గెలవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై కేవలం స్వల్ప మెజార్టీతో గెలిచిన విషయం కేటీఆర్ మరచిపోయారన్నారు. సిరిసిల్ల ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన కేటీఆర్.. ఒక్క హామీని నేరవేర్చలేదన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీను, తలారి నర్సింలు, కొండల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజు, అంజనేయులు, రమేశ్, షాదుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మద్దికుంట చెరువుకు గోదారి జలాలు



మత్తడి దూకుతున్న మద్దికుంట చెరువు

ముస్తాబాద్: మండలానికి గోదావరి జలాలు చేరాయి. మల్లన్నసాగర్ ప్రాజెక్టు ద్వారా కెనాల్‌లోకి గోదావరి జలాలు వదిలిన సంగతి తెలిసిందే. దీంతో మద్దికుంట ఊరచెరువు గోదావరి జలాలతో నిండింది. బుధవారం మద్దికుంట చెరువు మత్తడి దూకడంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. యా సంగిలో వరిసాగుకు ఇబ్బంది ఉండదని రైతులు పేర్కొన్నారు. త్వరలోనే ముస్తాబాద్ లింగంకుంట, పెద్ద చెరువులోకి గోదావరి జలాలు వ స్తాయని డీఈఈ రవికుమార్ తెలిపారు. చీకోడు, గూడెం,నామాపూర్ చెరువుల్లోకి నీరువస్తుందన్నారు.

దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



దుప్పి మాంసం విక్రయిస్తున్న కొమురయ్యను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

గంభీరావుపేట:గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ అడ్డగుట్ట ప్రాంతంలో దుప్పి మాంసం విక్రయిస్తున్న వ్యక్తిని బుధవారం ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు. కోనరావుపేట మండలానికి చెందిన కొమురయ్య అనే వ్యక్తి ముస్తఫానగర్ సమీపంలో దుప్పి మాంసం అమ్ముతుండగా ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. సిరిసిల్ల అటవీక్షేత్ర అధికారి హరిప్రసాద్ తెలిపిన వివరాలు. కోనరావుపేట మండలానికి చెందిన గంట కొమురయ్య దుప్పిని వేటాడి హతమార్చినట్లు తెలిపారు. దుప్పి మాంసాన్ని ముక్కలుగా చేసి ప్యాకెట్లలో కిలో చొప్పున విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. దాదాపు 30 కిలోల దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు కొమురయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ట్లు వెల్లడించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి, బీట్ ఆఫీసర్లు రమేశ్, జ్యోతి తదితరులు ఉన్నారు.

ఎంపీడీవోకు వినతి

తంగళ్లపల్లి: మండలంలో కేసీఆర్‌నగర్ డబుల్ బెడ్‌రూం సుముదాయం ఉందా..లేదా? అని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రశ్నించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మండెపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయం (కేసీఆర్ నగర్) ప్రజలకు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలలని ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణకు కేసీఆర్‌నగర్‌వాసులతో కలిసి వినతిపత్రం అందజేశారు.